
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(1), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.20.2.16

# రామాయణం అయోధ్యకాండ: రాజధర్మాలు

రాఘువేంద్ర రావు,
తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కూకట్ పల్లి

## పరిచయం

వాల్మీకి రచించిన రామాయణంలోని అయోధ్యాకాండలో శ్రీరాముడు భరతునికి రాజధర్మాలను వివరించాడు. అందులోని 100వ సర్గను 'కచ్చిత్ సర్గ' అని పిలుస్తారు. కచ్చిత్ అంటే సంస్కృతంలో "కదా!" లేదా "అలా జరుగుతోందా?" ఆశాభావంతో కూడిన ప్రశ్న అని అర్థం. ఈ సర్గలోని ప్రతి శ్లోకం దాదాపుగా 'కచ్చిత్' అనే పదంతోనే ప్రారంభమవుతుంది. శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు, భరతుడు ఆయనను వెతుక్కుంటూ అడవికి వస్తాడు. ఆ సమయంలో రాముడు భరతుడిని ఆలింగనం చేసుకుని, అయోధ్య రాజ్య పాలన ఎలా సాగుతోందో తెలుసుకోవడానికి 56 ప్రశ్నలు అడుగుతాడు. ఈ ప్రశ్నల సమాహారమే "కచ్చిత్త్ సర్గ. శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు దశరథ మహారాజు పరమపదించాడు. అప్పుడు రాముడు చిత్రకూటంలో ఉంటాడు. భరతుడు తండ్రి మరణవార్త తెలియజేసి శ్రీరాముడిని తిరిగి అయోధ్యకు తీసుకెళ్లడానికి చిత్రకూట పర్వతానికి వస్తాడు. ఆ సమయంలో రాముడు భరతుడిని ఆలింగనం చేసుకుని, కుశలప్రశ్నలు వేసి ఒక దేశాన్ని పాలించే రాజుకు ఉండవలసిన అత్యుత్తమ రాజనీతి సూత్రాలను, పరిపాలనా దక్షతను బోధిస్తాడు. వాల్మీకి మహర్షి అందించిన ఆ అమూల్యమైన రాజధర్మ శ్లోకాలను, వాటి విస్తృత అంతరార్థాలను చర్చించడం జరిగింది. ఇది మన సంస్కృతి లో ఉత్తమ రాజనీతి శాస్త్ర సారాంశం గా గుర్తింపు పొందింది.

## ముఖ్యమైన రాజధర్మాలు

1. సమర్థులైన మంత్రుల ఎంపిక

రాజ్య భద్రత, అభివృద్ధి అనేవి కేవలం రాజు నిర్ణయాలపైనే కాకుండా, అతనికి సలహాలు ఇచ్చే మంత్రులపై ఆధారపడి ఉంటాయి. యోగ్యులైన వారిని మాత్రమే మంత్రులుగా ఎంచుకోవాలని రాముడు చెబుతాడు.

భరతా! నీలాగే పరాక్రమవంతులు, శాస్త్రకోవిదులు, జితేంద్రియులు, ఉత్తమ వంశ సంజాతులు, ఇంగితజ్ఞులు, సమయస్ఫూర్తి కలవారు అయిన వారిని మంత్రులుగా నియమించుకొనవలెను.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(1), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.04.20.2.16

రాజు ఒంటరిగా నిర్ణయాలు తీసుకోకూడదు. జ్ఞానులు, నమ్మకస్థులైన మంత్రులతో రహస్యంగా ఆలోచించి మాత్రమే ముందుకు సాగాలని ఇది స్పష్టం చేస్తోంది. నేటి ప్రజాస్వామ్యంలో మంత్రులు, మంత్రివర్గం వ్యవస్థలకు ఇదే మూల సూత్రం.

2. రహస్య మంత్రణ రక్షణ

రాజకీయ నిర్ణయాలు అమలు కావడానికి ముందే శత్రువులకు తెలియకూడదు. సమాచార భద్రత  అనేది అత్యంత ముఖ్యం.

రాజు తీసుకునే రహస్య నిర్ణయాలు శత్రువులకు తెలిసిపోకూడదు. అలాగే రాజు ఒంటరిగా నిర్ణయాలు తీసుకోవడం జరుగకూడదు. లేదా మరీ ఎక్కువ మందితో చర్చించి రహస్యాన్ని రచ్చ చేయకూడదు. అంటే ఒక నిర్ణయం తీసుకునేటప్పుడు ముగ్గురు లేదా నలుగురు నమ్మకమైన మంత్రులతో మాత్రమే చర్చించాలి. ఎక్కువ మందితో చర్చిస్తే రహస్యం  దాగదు.

3. యోగ్యతను బట్టి పదవులు

అధికారుల సామర్థ్యాన్ని బట్టి వారి బాధ్యతలను విభజించాలని రాముడు స్పష్టమైన నిర్దేశం చేశాడు.

అత్యంత ముఖ్యమైన, కఠినమైన పనులలో ఉత్తములను, సాధారణ పనులలో మధ్యములను, తక్కువ స్థాయి పనులలో అధములను (సాధారణ సిబ్బందిని) నియమించాలి.

విశ్లేషణ: ఇది ఆధునిక మేనేజ్‌మెంట్ శాస్త్రంలోని మానవ వనరుల వినియోగం సూత్రం. అసమర్థుడికి పెద్ద పదవి ఇస్తే రాజ్యం నాశనమవుతుంది, సమర్థుడికి చిన్న పదవి ఇస్తే అతని ప్రతిభ వృథా అవుతుంది.

4. ఆర్థిక క్రమశిక్షణ

రాజ్య ఆర్థిక పరిస్థితి సమతుల్యంగా ఉండాలని, ఆదాయ వ్యయాల నిర్వహణ సక్రమంగా ఉండాలని రాముడు హెచ్చరించాడు. రాజ్య ఆదాయం కంటే వ్యయం ఎల్లప్పుడూ తక్కువగా ఉండేలా చూసుకుంటుండాలి.  కోశాగారంలోని ధనం పాపకార్యాలకు, వ్యర్థ వ్యసనాలకు ఖర్చు చేయరాదు.

విశ్లేషణ: ఆదాయాన్ని మించిన ఖర్చు రాష్ట్రాన్ని లేదా దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతుంది. బడ్జెట్ నిర్వహణలో లోటు లేకుండా చూసుకోవడమే నిజమైన రాజధర్మం.

5. జీతభత్యాల సకాల వితరణ

సైనికులకు, ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సరైన సమయానికి అందకపోతే వచ్చే విపత్తులను రాముడు వివరించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(1), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

DOI: http://ijmer.in.doi./2022/11.04.20.2.16

సైనికులకు, సేవకులకు ఇవ్వవలసిన జీతభత్యాలను, భోజన వసతులను సరైన సమయానికి ఇవ్వాలని రాముడు చెప్పాడు. జీతాలు ఇవ్వడంలో ఆలస్యమైతే వారు యజమానిపై క్రోధాన్ని పెంచుకుంటారు. అది రాజ్యానికి మహా అనర్థాన్ని తెచ్చిపెడుతుంది.

విశ్లేషణ: అంతర్గత తిరుగుబాట్లు  ఆర్థిక అసంతృప్తి వల్లే మొదలవుతాయి. సిబ్బందిని సంతోషంగా ఉంచినప్పుడే దేశ రక్షణ సాధ్యమవుతుంది.

6. వ్యవసాయం మరియు ప్రజా సంక్షేమం

భారతీయ ఆర్థిక వ్యవస్థకు నాటి నుండి నేటి వరకు వ్యవసాయమే మూలాధారం. రైతుల రక్షణపై రాముని హితవు ఇది:
దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయం, పశుపోషణ, వాణిజ్యంపై ఆధారపడి జీవించే ప్రజలను నీవు ప్రాణప్రదంగా చూసుకోవాలి.వారి సుఖసంతోషాల పైనే దేశ పురోభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

వ్యవసాయ రంగానికి సాగునీటి వసతులు కల్పించడం రాజు ధర్మం.  చెరువులు మొదలైన నీటి వనరులు ఏర్పాటు చేయడం పంటపొలాలకు, పశుసంపదకు, సాధారణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. వర్షాలు పడకపోయినా వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా నదులు, బావులు, చెరువులు, తటాకాలు ఎప్పుడూ నీటితో కళకళలాడుతుండాలి. చెరువులు ఎండిపోకుండా, నీటి సంరక్షణ సరిగ్గా నిర్వహించాలి.వ్యవసాయమే కాకుండా, భూమి నుండి లభించే సహజ వనరుల గురించి కూడా పరిశీలించుకోవాలి.

7. నిష్పక్షపాత న్యాయపాలన

న్యాయవ్యవస్థ స్వతంత్రంగా, లంచగొండితనానికి తావులేకుండా ఉండాలని రాముడు ఆదేశించాడు.
ధనాశతో గానీ, భయంతో గానీ, పక్షపాతంతో గానీ కాకుండా, ధర్మబద్ధంగా న్యాయం వెతుక్కుంటూ వచ్చిన వారి సమస్యలను నిష్పక్షపాతంగా పరిష్కరించాలి.

రాజ్యంలో ఉన్న అంధులు, మూగవారు, వికలాంగులు, దిక్కులేని వారిని నీవు ఒక తండ్రిలా ఆదరించాలి. ధన గర్వంతో ఉన్న ధనవంతుల వైపు న్యాయం వంగిపోకుండా, పేదవారికి కూడా సమాన న్యాయం అందించాలి.

విశ్లేషణ: లంచాలకు లోబడి నిరపరాధులను శిక్షిస్తే, ఆ బాధితుల కన్నీరు రాజ్యాన్ని సర్వనాశనం చేస్తుందని రాముడు హెచ్చరించాడు.

Cover Page

DOI: http://ijmer.in.doi./2022/11.04.20.2.16

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(1), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India

**పాలకుడు విడిచిపెట్టవలసిన 14 రాజదోషాలు**

రాముడు భరతునితో మాట్లాడుతూ, రాజులు తప్పకుండా దూరంగా ఉంచవలసిన పదునాల్గు దోషాలను పేర్కొన్నాడు:

• 1. నాస్తిక్యం : ధర్మంపై నమ్మకం లేకపోవడం, రాజుకు ధర్మం మీద నమ్మకం లేకపోతే రాజుతో పాటు ప్రజలు కూడా అధర్మవర్తనులు అవుతారు.

• 2. అసత్యం పలకడం : ప్రజలను మోసం చేయడం

•3. ప్రమాదం/అజాగ్రత్త:పాలనను గాలికొదిలేయడం, రాజు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.

• 4. క్రోధం : అనాలోచిత కోపం కలిగి ఉండటం, క్రోధం అనేక దుష్పరిణామాలకు దారితీస్తుంది. రాజు ప్రశాంతచిత్తుడై ఉండాలి.

•5. దీర్ఘసూత్రత: పనులను వాయిదా వేయడం/ ఆలస్యం చేయడం కూడదు. అలాచేస్తే సకాలంలో పనులు పూర్తి కావు. అందువల్ల అభివృద్ధి కుంటుపడుతుంది.

•6. జ్ఞానులనుఆదరించకపోవడం పెద్దల సలహాలను తిరస్కరించడం: రాజు రాజ్యంలో ఉన్న వయోవృద్ధులు, జ్ఞానవృద్ధుల సలహాలను రాజ్య సంక్షేమ దృష్టితో స్వయం విచక్షణతో స్వీకరించాలి. వారి అనుభవాలు గొప్పవి.

• 7.బద్ధకం: బద్దకంమనిషిని బలహీనుడిని చేస్తుంది. కాబట్టి రాజు ఎల్లప్పుడూ చురుకుగా ఉండాలి.

•8. పంచేంద్రియాలకు బానిస కావడం : భోగలాలసత మనిషిని నైతిక పతనానికి కారణం. కాబట్టి రాజు జితేంద్రియుడై ఉండాలి.

• 9. ఏకచింతన : మంత్రులతో చర్చించకుండా ఒంటరిగా నిర్ణయించడం

• 10. అనర్థకమైన వారితో చర్చించడం మూర్ఖుల సలహాలు వినడం. ఇది నిష్ప్రయోజన కారణమైనది. దీనివలన రాజ్యరహస్యాలు శత్రువులు దొంగిలించే అవకాశం ఉంటుంది.

• 11. నిర్ణయించిన పనులను ప్రారంభించకపోవడం

• 12. రహస్యాలను కాపాడలేకపోవడం

• 13. శుభ సూచకాలను మంగళకరమైన పనులను వదిలేయడం నిద్రకు ఎక్కువ సమయం కేటాయించకుండా, తెల్లవారుజామునే లేచి దేశ శ్రేయస్సు గురించి ఆలోచించాలి.

• 14. ఒకేసారి శత్రువులందరిపై యుద్ధానికి వెళ్లడం పరిస్థితిని అంచనా వేయలేకపోవడం

**ముగింపు**

వాల్మీకి రామాయణంలోని అయోధ్యాకాండలో పేర్కొనబడిన రాజధర్మాలు కేవలం త్రేతాయుగానికో లేదా రాచరిక వ్యవస్థకో పరిమితమైనవి కావు. అవి సార్వకాలికమైనవి, సార్వజనీనమైనవి. నేటి ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా ఒక ఉత్తమమైన ప్రభుత్వానికి కావలసిన ఉత్తమ పాలన, పారదర్శకత, సమాచార భద్రత, మానవ వనరుల నిర్వహణ, మరియు ఆర్థిక క్రమశిక్షణ వంటి ఎన్నో అంశాలకు ఈ 'కచ్చిత్ సర్గ' ఒక అద్భుతమైన మార్గదర్శిని. పాలకుడు ప్రజాసేవకుడిగా ఉన్నప్పుడే ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందనే పరమ సత్యాన్ని రామాయణం మనకు ప్రబోధిస్తోంది.మహాత్మా గాంధీ గారు ప్రస్తావించిన 'రామరాజ్యం'

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2022); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:11, ISSUE:4(1), April: 2022
Online Copy of Article Publication Available (2022 Issues): www.ijmer.in
Digital Certificate of Publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd April 2022
Publication Date:10th May 2022
Publisher: Sucharitha Publication, India
Cover Page
DOI: http://ijmer.in.doi./2022/11.04.20.2.16

యొక్క అసలు సిసలైన పరిపాలన నమూనా మనకు ఈ సర్గలోనే కనిపిస్తుంది. ఆధునిక కాలంలో మేనేజ్‌మెంట్ పాఠాలకు, దేశ పాలనకు కూడా ఈ సూత్రాలు సరిపోతాయి.

**ఆధార గ్రంథాలు**

1.వాల్మీకి రామాయణం: గీతా ప్రెస్, గోరఖ్ పూర్